వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 02 అక్టోబర్ 2022

ఇద్దరు ఫారెస్టు వాచర్స్‌ను విధుల నుండి తొలగింపు

జిల్లా ఫారెస్టు అధికారి పి.వివేక్

రాజంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాజంపేట అటవీ రేంజ్ పరిధిలోని గుండ్లూరు చెక్‌పోస్టు వద్ద పనిచేస్తున్న ఇద్దరు ఫారెస్టు వాచర్స్‌ను విధుల నుంది అన్నమయ్య జిల్లా ఫారెస్టు అధికారి పి.వివేక్ తెలిపారు. కృష్ణప్రసాద్, నరసింహులు అనే ఇద్దరు ఫారెస్టు వాచర్స్ చెక్‌పోస్టు వద్ద పాస్ అయ్యే వాహనాల వద్ద డబ్బులు తీసుకుంటూ పట్టుబడడంతో వీరిద్దరిని విధుల నుండి తప్పించినట్టు వివరించారు. అన్నమయ్య జిల్లా ఫారెస్టు అధికారి వి.వివేక్, రాజంపేట ఫారెస్టు రేంజ్ అధికారి ఆర్.నారాయణలు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో డబ్బులు తీసుకుంటుండం జరిగింది. మరలా ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వి.వివేక్ తెలిపారు.

మురుకూటి సూర్యనారాయణరెడ్డికి గౌరవ డాక్టరేట్

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మురుకూటి సూర్యనారాయణరెడ్డి సేవా ట్రస్ట్ ఛైర్మెన్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు మురికూటి సూర్యనారయణ రెడ్డికి ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు శనివారం గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఆయన వ్యవసాయదారునిగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలను, మెడికల్ క్యాంప్‌లను నిర్వహించారు. అనేకమంది విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించి వారు ఉన్నత చదువులు చదవడంలో సహకరించారు. ఆయన సేవలను గుర్తించి సూర్యనారాయణరెడ్డికి గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. శనివారం తమిళనాడులోని హెూసోర్ నందు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సేవలో న్యాయం ఉండాలని, పరోపకారం ఆశించకుండా సేవ చేయాలనే మనస్సు ఉండాలని అన్నారు. తాను 30 సంవత్సరాలుగా రోటరీ సర్వీస్ లో కొన్ని వందల మందికి నేత్ర చికిత్స సేవలు చేశామన్నారు.సూర్యనారాయణరెడ్డికి ఈ అవార్డు రావడం పట్ల పట్టణంలోని పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

దసరా ఉత్సవాల్లో భాగంగా బద్వేలులో శనివారం శ్రీ బిల్వవృక్ష వాసవీ దేవి జగన్మోహిని అలంకారంలో అమ్మవారు



దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూలో అమ్మవారి శాలలలో శనివారం గజలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.

నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా సిఎం జగన్ కృషి

ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

స్కిల్‌హబ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న

కడప, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష కడపలో స్కిల్ హబ్ ప్రారంభించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామణిష్ణా రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ జిల్లా కడపలోని ప్రభుత్వ ఐటీ కళాశాలల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైనంద్యాభివృద్ధి ఎ.ఎస్.ఎస్. అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ శిలా ఫలకాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సజ్జల రామ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే పట్టుదల జగన్మోహన్ రెడ్డి, ఉన్నారని, అందులో భాగం గానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక స్కెల్ హబ్, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి స్పెల్ డెవలప్మెంట్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో రెండు స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా కడపలో సిస్టల్ వాచ్‌ను ప్రారంభించామని తెలిపారు. ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష హాజరైన విద్యార్థులతో మాట్లాడుతూ సివిఎస్ఎస్టీన్ ద్వారా ఉచిత శిక్షణా తరగతులను వారికి ఉపాధి కల్పించే చర్యలు కూడా చేపట్టారని, ప్రభుత్వం అందించే శిక్షణా కార్యక్రమాలకు ఉపయోగపడతాయన్నారు. యువత తమలోని నైపు ణ్యాలతో పాటుగా నాయకత్వ లక్షణాలను పెంపొం దించు కోవాలని చెప్పారు. సీఎం ఆదేశాల మేరకు ప్రతి నియోజక వర్గంలోని ప్రభుత్వ కాలేజీలో ఈ సెల్ హెచ్‌ను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. నిర్వహించడమే కాకుండా మొదటి విడతలో 8 స్కిల్ హబ్లు. ప్రభుత్వ సలహాదారు జిల్లా మధు సూదన్ రెడ్డి (స్కేల్ డెవలప్మెంట్ శిక్షణ) మాట్లాడుతూ స్థానికులకు ఉపాధి కల్పించే లక్ష్యంలో భాగంగా ముఖ్య మంత్రి రెండు స్కిల్ యూనర్సిటీలు, ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ స్టల్ అసెంబ్లీ నియోజక వర్గస్థాయిలో స్కేల్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో పి.ఆర్.టి.సి డైకెన్ సుల్లికాంసం బాయి, సాయి కాంత్ వర్మ. ఏపీఎస్ఎస్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డి పి రామకోటి జెడ్డి, ఎం కె వి శ్రీనివాసులు, ఏఎస్ఎన్జీసీ జనరల్ మేనేజర్ గోపినాథ్, జిల్లా ఉపాధి అధికారి దీప్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున, టి ఐ అసెస్టెంట్ డైరెక్టర్ రత్నరాజు, పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధి కారులు, ఏపిఎస్ఎన్ఎస్ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అతివేగం, నిర్లక్ష్యం ప్రమాదానికి హేతువు

రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జె.సి.తమీమ్ అన్సారియా

రాయచోటి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

రహదారులలో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు అమలు చేయాలి. ప్రజల ప్రాణాల భద్రతే.. ప్రభుత్వ ధ్యేయం. ఆ దిశగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా రవాణాశాఖ అధికారి ఎస్.శాంతకుమారి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోం దన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి.. వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని రోడ్డు ప్రమా దాలను పోలీస్, రవాణా, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖల అధి కారులు ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐరాడ్) ద్వారా ప్రతీ రోడ్ ప్రమాదానికి గల కారణాలను, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు విధిగా నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 63 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం జరిగింది. ఆయా శాఖల వారీగా బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగ్నల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు తీసుకుని, ఫొటోతో సహా నివేదికను ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై కార్యాచరణ రూపొందించాలని పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై గత నెలలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివ రించారు. ప్రభుత్వ నియమం ప్రకారం ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండేలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్ శాంతకుమారి మాట్లా డుతూ... గత జూన్, జూలై, ఆగస్టు మాసంలో ద్విచక్ర వాహ నాలు, పాదచారులు, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు 192 రోడ్డు ప్రమాదాలు సంభవించగా.. 88 మంది మృతిచెందగా, 255 మంది గాయపడ్డారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించేలా విద్యా ర్థులతో, స్వచ్ఛంద సంస్థలతో అవగాహన ర్యాలీ నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్య క్రమంలో రాయచోటి, రాజంపేట, మదనపల్లి డీఎస్పీలు పి.శ్రీధర్, జి.శివభాస్కర్ రెడ్డి, కె.రవి మనోహరాచారి, ఎంవిఐ అనిల్‌కుమార్, ఎన్‌హెచ్ఏ ఈఈలు బి.రఘునాథ్ బాబు, పి.మధుసూదన్, డి.ఎం. హెచ్.ఓ డా. కె.కొండయ్య, విద్యుత్ శాఖ ఈఈ వై.చంద్ర శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ బి.రాంబాబు, ఆర్ అండ్‌బి ఈఈ బి.సురేష్ నాయక్, ఆర్టీసీ డిపిటిఓ ఎం.జగదీశ్ పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే సంక్షేమానికి, అభివృద్ధి పెద్దపీట

ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష

కడప, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

జగనన్న ప్రభుత్వం లోనే సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీఠ వేసి పేద బడుగుబాలహీన వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 5వ డివిజన్ పరిధి లోని కార్పొరేటర్ బండి జయమ్మ, డివిజన్ ఇంఛార్జి బండి ప్రసాద్ వారి ఆధ్వర్యంలో అశోక్ నగర్ -1వ సచివాలయం పరిధిలోని చిన్న చౌక్, రాంనగర్, శ్రీరామాలయం వీధి పలు ప్రాంతాలలో 42వ రోజున "గడప గడపకు మన ప్రభు త్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు 5వ డివిజన్ కార్పొరేటర్ బండి జయమ్మ, డివిజన్ బండి ప్రసాద్, వైఎస్ ఆర్సిపి యువ నాయకులు అహమ్మద్ బాషా, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్య కర్తలు పాల్గొన్నారు.

1863 మందికి 3.50 కోట్ల చెక్కుపంపిణీ

వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, అక్టోబరు 1 ప్రభాతవార్త

చెక్కు పంపిణీ చేస్తున్న కొరముట్ల

మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్ష తన వైసిపి ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ ఉందని శనివారం చిట్వేలి ఉన్నత పాఠశాలలో నిర్వమించిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు పరిమితం అయినప్పటికీ లెక్కకు మించి అపరిమితంగా హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. చిట్వేలి మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో 1863 మంది లబ్దిదారులకుగాను వరుసగా 3వ సంవత్సరం సుమారు 3.50 కోట్ల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమ కావడం జరిగిందని అన్నారు. అన్న మయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యాదీవెన, వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాది తోఫా లాంటి నిర్ణయాలతో వైసిపి ప్రభుత్వం ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిందని, జగన్ అవలంభిస్తున్న ఈ విధానాన్ని పలు రాష్ట్రాలు ఆచరించి అమలు చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మోహన్, చంద్ర, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపిటిసిలు శ్రీను, గుండయ్య, కోటయ్య సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, ఈశ్వరయ్య, వైసిపి నాయకులు చక్రపాణిరెడ్డి, నాగిరెడ్డి, కోదండరామయ్య, ఎం.కనకరాజా, ఎం.చిన్నా రాయల్, అధికారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

టిడిపిపై దాడులు, ప్రజలపై దోపిడీ వైసిపి ఎమ్మెల్యే లక్ష్యం

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం

ప్రొద్దుటూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త

మాట్లాడుతున్న సోమిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి

రాష్ట్రంలో గడిచిన మూడున్నర సంవత్సరాల వైసిపి పాలనలో ప్రశ్నించిన టిడిపి నాయకులపై దాడులు రాష్ట్ర ప్రజలపై ప్రజలపై దోపిడీ చేయడమే వైసిపి ఎమ్మెల్యేల లక్ష్యంగా ఉన్నట్లు టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆర్ శ్రీనివాస్ రెడ్డిలు ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం వారు ప్రొద్దుటూరు చేరుకొని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డిని తన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ రెడ్డి అధికారపక్ష నాయకుల అవినీతిని ఎండగడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాచమల్లుకు రాత్రి నిద్ర పట్టడం లేదన్న అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గుండెల్లో గుబులు పుట్టిస్తున్న ప్రవీణ్ రెడ్డి పై పోలీసులను అడ్డం పెట్టుకొని దాడులు చేసే ప్రయత్నం చేయడం రాజకీయాలలో నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు అధికార పక్షం చేతిలో కీలు బొమ్మలుగా పనిచేయడం దురదృష్టకర మన్నారు. మా ఇంటికి వస్తే ఏం తెస్తావ్ మీ ఇంటికి వస్తే ఏమిస్తావ్ అన్న చందాన వైసీపీ ఎమ్మెల్యేల పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఎగ్జిబిషన్ రేట్లపై దమ్ముంటే చర్చలకు రావాలని సవాల్ చేసిన ఎమ్మెల్యే వందల మంది పోలీసులను పంపి అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు చేసిన అవినీతి సంపాదన రాష్ట్రంలో ఎవరూ చేయలేదని విమర్శించారు. ఇకపై ప్రవీణ్ జోలికి వస్తే జిల్లా పార్టీ అండగా ఉండి ఎమ్మెల్యే అవినీతిపై రాష్ట్రంలో వ్యవసాయం నీటిపారుదల రోడ్లు భవనాలు శాఖలు మూసి వేశారని విమర్శించారు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ప్రయత్నం అధికారపక్షం మానుకోవాలని తెలిపారు సవాల్ విసిరేది మీరే పోలీసులను అడ్డుపెట్టుకొని వారిపై కేసులు నమోదు చేయిం చడం సమంజసం కాదన్నారు ఇప్పటికైనా ప్రజా సంక్షేమం కోసం మంచి పనులు చేసి ప్రజలకు చేరువ కావాలని హితవు పలికారు కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పల్చీకొట్టిన పల్వరైజింగ్ మిల్లులు

పశువుల మేతకు వినియోగిస్తున్న రైతులు

వీధిన పడ్డ వేలాది కుటుంబాలు

రుణ భారంతో ఆదాయాలు లేక ఆత్మహత్యలే శరణ్యమంటున్న యజమానులు

జగనన్న చొరవతో అయినా మిల్లర్లకు పూర్వ వైభవం వచ్చేనా?

ఓబులవారిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఏర్పాటైన బెరైటీస్ పల్వరైజింగ్ మిల్లులు తిరోగమన దిశలో పయనిస్తున్నాయి. 2012-13 ఆర్థిక సంవత్సరం నుంచి మంగంపేట పరిసర ప్రాంతాల్లో బెరైటీస్ పల్వరైజింగ్ మిల్లుల ఏర్పాటుకు ఊపందుకుంది. మొదట 150కి పైగా మిల్లులు నిర్మించబడ్డాయి. సంస్థను నమ్ముకొని ఎంతో ఆశతో నిర్మించిన పల్వరైజింగ్ మిల్లుల యజమానుల ఆశలు ఏమాత్రం ఫలించకుండానే నిరాశ నిస్పృహలతో ఉండిపోయాయి. ఈ మిల్లులకు ప్రత్యక్షంగా వందలాది కుటుంబాలు, పరోక్షంగా వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 2013లో ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన జరగడంతో బెరైటీస్ పల్వరైజింగ్ మిల్లుల పరిస్థితి గందరగోళంగా మారింది. 2014లో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ఈ మిల్లులపై ఉక్కుపాదం మోపింది. బెరైటీస్ పల్వరైజింగ్ మిల్లులకు ఖనిజాన్ని సరఫరా చేయడం నిలిపివేసింది. అప్పటి వరకు 3 పువ్వులు 6 కాయలుగా వ్యాపారాలు లావాదేవీలు జరుగుతూ కళకళలాడుతున్న పల్వరైజింగ్ మిల్లులు ఆదాయం లేక తిరోగమన దిశలో పయనించసాగాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, కోడూరు సంబంధించి చాలా మంది వ్యాపారులు వ్యవసాయ భూములు లీజుకు తీసుకొని లక్షల రూపాయలు వెచ్చించి మిల్లులు నిర్మాణం పనులు ఏర్పాటు చేశారు. మరికొందరు లక్షలాది రూపాయలు వెచ్చించి వ్యవసాయం సాగు చేస్తున్న భూములను కొనుగోలు చేసి పల్వరైజింగ్ మిల్లులు ఏర్పాటు చేశారు. తాము ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న యజమానుల ఆశలు ఆడియాశలయ్యాయి. 2014లో చివరి నాటి ఖనిజ సరఫరా లేక అయోమయ పరిస్థితి నెలకొంది. చాలా పల్వరైజింగ్ మిల్లులో సిబ్బంది, కార్మికులకు వేతనాలు ఇవ్వడం గగనంగా మారింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మిల్లులకు ఖనిజం సరఫరా నిలిపివేయడంతో ఒక్క సారిగా వ్యాపార లావాదేవీలు ఆగిపోయి వేలకు వేలు లక్షల రూపాయలు మిల్లులకు ఛార్జీలు చెల్లించలేక, కొన్ని మిల్లుల్లో విద్యుత్తు కనెక్షన్లు సైతం విద్యుత్తు అధికారులు కనెక్షన్లు తీసివేయడం ఆ తరువాత పల్వరైజింగ్ మిల్లులు పశువులకు ఆవాసాలుగా, ఎర్రగడ్డల మండీలుగా, లారీలు నిలుపుదలకు ఉపయోగించుకొని యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇటు కార్మికులకు పోషణ లేక వ్యాపార లావాదేవీలు జరగక ఖనిజం సరఫరా లేక అటు పనులు చేసుకోలేక పూట గడవక, బ్యాంకు రుణాలు కట్టలేక అధిక ఒత్తిళ్లతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా చిరువ్యాపారుల పల్వరైజింగ్ యజమానుల దీనావస్థగా మారిపోయి ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు రుణాలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వందల మంది వ్యాపారులు పల్వరైజింగ్ మిల్లుల వ్యాపారులు, యజామనులు వీధిన పడ్డారు. ఈ నేపథ్యంలో కొంత మంది మిల్లులు ఖాళీ చేయడంతో కొందరు మిల్లుల్లో ఉన్న విద్యుత్తు మోటార్లు, ప్యానెల్ బోర్డులు దొంగతనాలు చేస్తూ కొన్ని మిల్లుల్లో చోరీకి గురై అటు వ్యాపారాలు లేక ఇటు విద్యుత్తు మోటార్లు దొంగలించడంతో ఏమి చేయాలో దిక్కుతోచని అయోమయంలో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వస్తుంది.. జగనన్న ఆదుకుంటాడని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నామని 2.5 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని యజమానులు అంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మంచి మనసుతో ఆలోచించి మంగంపేట పల్వరైజింగ్ మిల్లుల యజమానులను ఆదుకోవాలని, యజమానులకు బెరైటీస్ ఖనిజాన్ని సరఫరా చేసి తేవాల్సిన జీవోలు ఇచ్చి ఖనిజం పంపిణీలో రాయితీ ఇస్తే కొంత వరకైనా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడతామని మిల్లర్ల యజమానులు సీఎం జగన్‌ను కోరుతున్నారు.

భూబకాసరులే వైసిపి నాయకులు

వైసిపిప్రభుత్వంపై నిప్పులు చెరిగిన తెలుగుదేశం నాయకులు

రాయచోటి అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రస్తుత వైసిపి పాలనలో వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారులతో కలిసి డీకేటి భూములను వాగులు వంకలను సైతం కబ్జా చేసిభూ బకాసురులుగా మారారని, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమర్నాథరెడ్డి లు వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు శనివారం సుండు పల్లె రోడ్ నారాయణ ఫంక్షన్ హాల్ లో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన వైసిపి బ్రోకర్లతోనే పని జరుగుతుందని ప్రజాస్వామ్య మంట కలిసిపోయిందని వారన్నారు గాడి తప్పిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు గడపగడపకు వెళ్తుంటే ప్రజలు చీకొడుతున్నారని ఎక్కడ చూసినా ఇసుక మద్యం గంజాయి క్రికెట్ బెట్టింగ్ భూమాఫియా వంటివి ఆదాయ వనరులుగా వైసీపీ నాయకులు మార్చుకున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల హామీలు తుంగల్లో తొక్కి ప్రజలపై పలు రకాల పన్నులు విధించి ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు పలు రకాల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు తెలుగుదేశం పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి రోజులు వస్తాయన్నారు పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంట నరహరి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవుతారన్నారు. అందుకు యువత శక్తి వంచన లేకుండా కృషిచేసి పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు పార్టీ అధికారంలోకి వస్తే జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. సమావేశంల

తులసిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు

కడప వైద్య విభాగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రెడ్డి తులసిరెడ్డి చేతుల మీదుగా కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా కదిరి ప్రసాద్ గౌడ్‌ను, పెనుబాల ఓబులేసును కడప జిల్లా సెక్రటరీగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్, ఓబులేసులు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి ఈ పదవులు ఇచ్చినందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. సహకరించిన చార్లెస్‌కు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొట్టిపాటి చంద్ర శేఖర్‌రెడ్డి, వేంపల్లె అమర్‌నాథ్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

– ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప వైద్య విభాగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, 1956 లో దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఉమ్మడి ఏపీని ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం అధికారికంగా కొనసాగించాలని రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి కోరారు. శ్రీబాగ్ ఒప్పందంలో భాగంగా కర్నూలు రాజదానిగా, రాష్ట్రం ఏర్పడడం అది ఈ రోజే కావడం జరిగింది. జగన్ మోహన్‌రెడ్డి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారమే రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేస్తున్నామని అసెంబ్లీలో ప్రకటించారు. నీవు శ్రీబాగ్ ఒప్పందాన్ని నిజంగా అమలు చేసినట్లయితే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అక్టోబరు 1న అధికారికంగా ఎందుకు జరపడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్య క్రమంలో సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, లోక్‌సత్తా నాయకులు కృష్ణ, హేతువాద సంఘం నాయకులు సీఆర్వీ ప్రసాద్‌రావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు హుసేన్, వెంకటేశ్వర్లు, మహబూబ్‌తార, జాఫర్ హుసేన్, జమీల, షకీలా, షంసాద్, వెంకట సుబ్బయ్య, శివరాం, వసంత కుమారి, శ్రీనివాసులు, గడ్డం శ్రీను, గోవిందు, రామాంజనేయరెడ్డి, వాసంత్, ఎంఆర్.నాయక్, శివకుమార్, విజయ్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

కడప లీగల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:

నగరంలో ఉన్న చౌడమ్మ వృద్ధాశ్రమంలో శనివారం సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ కవిత అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులను ప్రభావితం చేసే సమస్యల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవతరం అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపుకుంటారన్నారు మారుతున్న ప్రపంచంలో వృద్ధుల దినోత్సవం థీమ్, మారుతున్న ప్రపంచంలో వృద్ధుల స్థితి స్థాపకత, సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి తెలిపారు. సీనియర్ సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 14567పైన అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 ఏపీ తల్లి దండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 వివరించారు. తల్లిదండ్రులను, వృద్ధులను చూసుకోనే బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. అలా కాదని విస్మరిస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. సీనియర్ సిటి జన్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

జమ్మలమడుగు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ప్రోగ్రెసీవ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటీవ్ (పవి) ఎన్‌జీవో ఆధ్వర్యంలో జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ రక్తదాన శిబిరంలో ఎన్‌జీవోకు చెందిన 25 మందికి పైగా వాలంటీర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ వెంకటేశ్వర్లు పాల్గొని రక్తదాతలకు ప్రశంసలను తెలియజేశారు. ఆపదలో ఉండి రక్తం అవసరం ఉన్న రోగులు ఎవ రైనా తమ సంస్థను సంప్రదిస్తే వారికి రక్తాన్ని దానంగా అందించే ఏర్పాటు చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9381301616, 9966976169 నంబర్ల ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు రోటరీ క్లబ్ సభ్యు లు జమ్మలమడుగు ప్రభుత్వ రక్తనిధి కేంద్రం కేంద్రం బృందం పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

జమ్మలమడుగు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో ఈనెల 30వ తేదీన నిర్వహించే ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారా యణ తెలిపారు. జమ్మల మడుగులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ మోసం చేస్తున్నాయన్నారు. దేశంలో వ్యవసాయరంగం తరువాత అతి పెద్ద రంగం చేనేత రంగమే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 5 రూ.6లక్షలు ప్రతి చేనేత కార్మికునికి కుటుంబానికి రూ.2లక్షలు స్కీంలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చేయూత కార్మిక సంఘం నాయకులు మధు, విజయ్, రఘు, కృష్ణ, సుబ్బన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చెత్త పన్నుపై పాలకవర్గం పునరాలోచించాలి

– సంతకాల సేకరణ ప్రారంభంలో వక్తల డిమాండ్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

నగరంలో నగరపాలక సంస్థ విధిస్తున్న చెత్త పన్నుపై పునరాలోచన చేయాలని ప్రముఖ వైద్యులు డా.ఓబుల్ రెడ్డి, డా.మహేశ్వర్‌రెడ్డి, డా.ప్రదీప్ కుమార్, సంఘ సేవకులు సలావుద్దీన్ అభిప్రాయపడ్డారు. కడప నగరంలో చెత్త పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ కడప నగర కమిటీ ఆధ్వర్యంలో కడప నగరంలో బ్యానర్‌పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, లోక్‌సత్తా నాయకులు కృష్ణ, హేతువాద సంఘం నాయకులు సీఆర్వీ ప్రసాద్‌రావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, ఐఎన్ సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, పాపిరెడ్డి, నగర నాయకులు ఫారూక్ హుసేన్, జమీల, షకీలా, షంసాద్, వెంకట సుబ్బయ్య, శివరాం, వసంతకుమారి, శ్రీనివాసులు, గడ్డం శ్రీను, గోవిందు, రామాంజనేయరెడ్డి, వాసంత్, ఎం.ఆర్. నాయక్, శివకుమార్, విజయ్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

బంజారాల అభివృద్ధికి కృషి

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

బంజారుల అభివృద్ధి కోసం అఖిలభారత బంజారు సేవాసమితి కమిటీ పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షులు రవినాయక్ సూచించారు. శనివారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారాలు అధికశాతం అడవుల్లో జీవిస్తున్నారని వారిని సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగడానికి తగిన సహాయసహకారాలు అందించాలన్నారు. అన్నమయ్యజిల్లా అధ్యక్షులుగా పి.అమరేంద్రనాయక్, ఉపాధ్యక్షులుగా పి.శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.వేణుగోపాల్‌నాయక్, కార్యదర్శి బి.మునుస్వామినాయక్, ట్రెజరర్‌గా ప్రభాకర్‌నాయక్, కార్యవర్గసభ్యులను ఎంపిక చేశారు.

80 సంవత్సరాల వృద్ధులకు ఘన సన్మానం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

స్థానిక పాత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం 80 సంవత్సరాలు దాటిన 9 మంది వృద్ధులను ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వృద్ధుల సమస్యలు – పరిష్కారం గురించి చర్చ జరిగింది. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, బాల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

రక్తదాత గాయత్రిని సత్కరించిన జేకే యూత్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

98 సార్లు రక్తదానం చేసిన గాయత్రిని శనివారం స్థానిక జేకే యూత్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ మహిళలు మహారక్తదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. మహిళలు రక్తదానం చేయాలని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వలన ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ సేవా సమితి రాయల్ కరీముల్లా, ఎండీ రఫీ, సలీం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామంలోని వడ్డెపల్లె, బెస్తపల్లె, హరిజనవాడలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిదులు, అధికారులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపను పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజలతో చర్చించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందాలన్నారు. అధికారులు పథకాలను అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. దిన్నెపాడు గ్రామ సమస్యలపై శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ నాగలక్షమ్మ, సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, హరినాథరెడ్డి, సయ్యద్ అమీర్, దర్మరాజు, గజేంద్ర రెడ్డి, సుబ్బరాజు,నరసరాజు,రామాంజులు, మోహన్‌రెడ్డి, రంగన్న పాల్గొన్నారు.

నాడు - నేడు పనులు వేగవంతం చేయండి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఎంఈవో చక్రేనాయక్ ఇంజినీర్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో నాడు-నేడు పనులకు ఎంపికైన పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 55 పాఠశాలలు నాడు-నేడు కింద ఎంపికయ్యాయని అందులో 3 అంగన్‌వాడీ భవనాలు, 26 పాఠశాలలు, 26 అదనపు గదులు తరగతి గదులు మంజూరయ్యాయని వాటిని వెంటనేపూర్తి చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు గట్టిగా చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ప్రతి పాఠశాల హెచ్ఎం మూడు నెలల్లో పూర్తి పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మా పేరుతో పట్టాలు ఇవ్వాలి

– తహసీల్దారుకు వినతిపత్రం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మద్దిరేవుల గ్రామంలోని కొత్త మాదిగపల్లి, దిగువ మాదిగపల్లి, బిల్డింగ్ హరిజనవాడకు చెందిన 20 మంది హరిజన మహిళలు శనివారం తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లా డుతూ ఇంటి పట్టాలు, భూములు లేని మాకు మేము సాగు చేసుకుం టున్న భూములకు హద్దులు, మా పేరున వికేటి పట్టాలు అందించాలని తహసీ ల్దారును కోరారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అసెస్‌మెంట్ కమిటీ జరుగ లేదని ఇప్పటికైనా మా భూములకు సంబంధించిన పట్టాలు ఇచ్చి వాటికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామస్థులు బాలకృష్ణ, వట్టికాళ్ల వెంకట రమణ, పద్మావతి, గడికోట నాగమ్మ, కత్తి నాగేశ్వరమ్మ, మంద రేణుక, రాయచోటి రమణమ్మ, తదితరులు ఉన్నారు. తహసీల్దారు మాట్లాడుతూ మీ భూము లను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

దుర్గమ్మా ప్రజలందరినీ చల్లంగ చూడవమ్మా..

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

పర్వతరెడ్డిగారిపల్లెలో దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ ప్రతిమకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డికి ఉత్సవ నిర్వాహకులు స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా సంతోసంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పట్టణంలోని సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు, వాల్మీకిపురం నియోజకవర్గాల్లో అంగన్‌వాడీ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆర్డీఓ ఎంఎస్.మురళి ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. ధరఖాస్తుదారుల ఒరిజనల్ సర్టిఫికెట్లను పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రంలో చేపట్టాల్సిన విధుల గురించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. డివిజన్ పరిధిలో మినీ అంగన్‌వాడి, ఆయా పోస్టులకు సంబంధించి సుమారు 45మంది వరకు ధరఖాస్తులు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

శ్రీ లలితాదేవి అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

దసరా మహోత్సవంలో భాగంగా శనివారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారిని శ్రీ లలితా దేవి అలంకరణలో పూజించారు. అమ్మవారికి అప్పారావు వీధి, అప్పారావుతోటవీధి ప్రాంత భక్తులు ఊరేగింపుగా మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారికి సారే తీసుకొని గుడిలో సమర్పించి శ్రీ వాసవీ శ్రీ లతితాదేవి అలంకరణ చేసి దర్శించుకొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం, మహిళా సంఘం, యువజనసంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

పేదలకు సిఎం సహాయనిధి ఓవరం : ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

నిరుపేదలకు సిఎం సహాయనిధి ఓవరంలాంటిదని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం వద్ద సిఎం సహాయనిధి రూ.5,47,000లక్షల చెక్కులను 8 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టా రన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడుతున్న అభాగ్యులకు సిఎం సహాయనిధి వరం లాంటిదన్నారు. నియోజకవర్గంలోని వెంకటేష్, నారాయణరెడ్డి, నాగ రత్నమ్మ, వెంకటరమణ, సుజాత, సంతోష్‌బాబులు సిఎం సహాయనిధి చెక్కులను అందుకొన్నారు.

పాల ఏకరి జనగణన సేకరణకు సహకరించండి

రాష్ట్ర అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పాల ఏకరి సంఘం జనగణన సేకరణకు సహాయ సహకారాలు అందించాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు తెలిపారు. శనివారం అసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల ఏకరి జనాభా సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రభు త్వాలు జరిపే జనగణన లెక్కల్లో పాల ఏకరి కులానికి అన్యాయం జరుగు తున్నాదన్నారు. ప్రతి పల్లె, ప్రతి గ్రామం, ప్రతి జిల్లా తిరిగి సంఘంవారే జనగణన సేకరణ జరుగుతుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా అనంతపురం, సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లో పాల ఏకరి కులస్థులతో కలసి జనగణన సేకరణచేయడం జరుగుతుందన్నారు. అనంతరం కులానికి సేవాభావం కలిగి కులానికి సేవ చేసే వారికి మండలాలు, జిల్లాల వారీగా పదవులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో చలపతి, మల్లికార్జున నాయుడు, సదాశివనాయుడు, చంద్ర పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో వృద్ధుల దినోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని కోళ్ళబైలు పంచాయితీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు వృద్ధాశ్రమం నందు శనివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె న్యాయవిజ్ఞానవేధిక రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలెంటరీ బి.సుబద్ర విచ్చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ వెలుగు వృద్ధాశ్రంలో సేవలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఇంతమంది వృద్ధులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీతా తదితరులు పాల్గొన్నారు.

రైతులే రాజులుగా వైఎస్ జగన్ లక్ష్యం

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

వైసిపి రాష్ట్ర ప్రభుత్వంలో రైతులే రాజులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ భాస్కర్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మండలంలోని మడమూరు గ్రామంలో సూఓ నీటిసాగు పరికరాలు, డ్రిప్పుపైపుల, కేబుల్ వైర్లు, పిల్లర్లు వంటి రైతులకు సంబంధించిన పరికరాలను సబ్సిడీచే రైతులకు పంపిణీ చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుడపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌నాయుడు, వాటర్‌షెడ్ ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నాడు-నేడు కింద కళాశాలకు నిధులు మంజూరు

గుర్రంకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మత్తులకు నాడు-నేడు నిధులు కింద రూ.46.9లక్షలు మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్రకుమార్ శనివారం తెలిపారు. ఈనిధులకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిచే శంకుస్థాపన చేశారు. ఈ నిధులను కళాశాల మరమ్మత్తులకు, టాయిలెట్స్ నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, సర్పంచ్ అలీఖాన్, మాజీ ఎంపిపి చంద్రశేఖర్, ఆర్బీకే అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటశివారెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సిరిపురి ముద్దుబిడ్డలకు పుర సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి వారిచే గౌరవ డాక్టరేట్ స్వీకరించిన సిరిపురి ప్రొద్దుటూరు ముద్దుబిడ్డలు అవధాన కవీంద్రులు డాక్టర్ నరాల రామారెడ్డి, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి గార్లకు పట్టణంలోని బుసేట్టి కళ్యాణ మండపంలో సన్మానిస్తున్నట్లు ఐక్యవేదిక ఒక ప్రకటనలో పేర్కొంది. శనివారం విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక సభ్యులు డాక్టర్ నాగ దస్తగిరిరెడ్డి, సివి సురేష్, బుర్ర రామాంజనేయులు, రామకృష్ణ, నర్సింహారెడ్డి, గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, అంకాల కొండయ్య, మనోహర్ రెడ్డి, జింక మార్కండేయ, వెంకట జనార్దన్ రెడ్డి, మోరే లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా భావించిన మహోన్నతుడు శ్రీరాములు.క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో చురుకుగా పాల్గొన్నారు. గాంధీజీ పిలుపుమేరకు హరిజనోద్ధరణకు నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టారని కొనియాడారు.ఇంకా ఈ కార్యక్రమంలో బియిడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గజ్జల వేమనారాయణ రెడ్డి, ఏపీ సిపిఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ జనార్ధనరెడ్డి, ప్రముఖ భాగవత ఎడవల్లి రమణయ్య పాల్గొన్నారు.

చందనాలంకారంలో దుర్గామాత

తంబళ్లపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

దసరా ఉత్సవాలల్లో భాగంగా 5వ రోజు దుర్గామాత చందనాలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు పరమేశ్వరస్వామి దుర్గామాతకు చందనాలంకరణతో పాటు పుష్పాలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దుర్గాదేవి స్తోత్రాలు పఠించారు. తదుపరి అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అంగన్వాడీ పాఠశాలల అభివృద్ధే జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్బోర్ 1, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అంగన్వాడి పాఠశాలలో అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశం సమావేశంలో ఆయన అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన కార్యకర్తలకు శాంసంగ్ సెల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు కావలసిన ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్షణం అన్నారు అంతకుముందుగా అంగన్వాడీ కార్యకర్తల నుండి అంగన్వాడి సెంటర్ లోని సమస్యలను అడిగి తెలుసు

త్రిబుల్ఐటికి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

కురబలకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో సన్మానించారు. ఈ ఏడాది పదవతరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల్లో ముదివేడు వద్ద ఉన్న ఏపి మోడల్స్కూల్కు చెందిన విద్యార్థులు కళ్యాణి, దీప్తి, నిఖిత, లక్ష్మి, అజయకుమార్, చందీశ్వరీ, అశ్వంత్కుమార్రెడ్డిలతో పాటు ముదివేడు వద్ద ఉన్న కేబిబి బాలికల పాఠశాలకు చెందిన కుసుమ, ముదివేడు హైస్కూల్కు చెందిన పల్లవిలు త్రిబుల్ ఐటికి అర్హత సాధించారని ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు. వీరిని ఎంపిపి దస్తగిరిసాబ్, ఎంఈఓ ద్వారకనాథ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్రెడ్డి, ఎంపిడిఓ దిలీప్కుమార్, ఉమాపతిలు కలిసి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మోడల్స్కూల్ ప్రిన్సిపాల్ యోజనాగాంధీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

తహశీల్దార్ భీమేశ్వర్రావు

కురబలకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కురబలకోట తహశీల్దార్ భీమేశ్వర్ రావు అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలు, హౌసింగ్ ఏఈ, విలేజ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న లేవట్లల్లో గృహలు మంజూరైన వారు నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ప్రతి రైతు వేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేయించాలని విఆర్ఓలను ఆదేశించారు. ఈ క్రాప్ బుక్కింగ్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఈనెల 4న ఎమ్మెల్యే సమీక్ష సమావేశానికి రెవెన్యూ ప్రగతి, లక్ష్యాలను నివేధికలను రూపొందించాలని కోరారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నవీన్కుమార్, ఆర్ఐలు సుగుణ, వెంకటస్వామి, విఆర్ఓలు పాల్గొన్నారు.

రుణయాప్‌లపై అప్రమత్తంగా ఉండండి

ఎస్ఐ సుకుమార్

కురబలకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

రుణయాప్ల పట్ల ప్రజలు, యువతీ, యవకులు అప్రమత్తంగా ఉండాలని ముదివేడు ఎస్ఐ సుకుమార్ కోరారు. శనివారం ఆయన అంగళ్ళులోని స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల బలహీనతలను ఆసరాగా తీసుకొని ఆన్లైన్ ఇన్సెంట్ పేరిట రుణాలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పి మోసగాళ్ళబారిన పడరాదని తెలిపారు. డాక్యుమెంట్ లెస్ వెరిఫికేషన్ ఇనిస్టేంట్లోను పదినిమిషాల్లో రుణం మంజూరు చేస్తామంటూ ఆపర్ల పేరిట వచ్చే మెసేజ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని క్లిక్చేసి ఇబ్బందుల్లో పడవద్దని ఎస్ఐ మండల ప్రజలను కోరారు. ఆపర్లు నమ్మి రుణం తీసుకుంటే కాంట్రాక్టు గ్యాలరీ, వ్యక్తిగత సమాచారాన్ని యాప్నిర్వహకులకు ఇవ్వాల్సి ఉంటుందవేధింపులు తప్పవని ఆయన హెచ్చరించారు.

నాడు-నేడు అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

– ఆర్డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మీపతి

తంబళ్లపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో నాడు-నేడు పథకం కింద పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మీపతి పాఠశాలల కమిటీలకు సూచించారు. శనివారం ఆయన పలు పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో 27 పాఠశాలల్లో నాడు-నేడు పనులు జరుగుతున్నాయని సుమారు రూ.17కోట్ల నిధులతో పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు జరుగుతున్నట్లు ఆయన విలేకరులతో చెప్పారు. నాడు-నేడు పనుల నిర్వహణలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు చొరవ చూపి మీ పాఠశాలలను మీరే అభివృద్ధి చేసుకోవాలని హితబోధ చేశారు. అదే విధంగా మల్లయ్యకొండలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి ఆదేశాల మేరకు రెండు తాగునీటి ట్యాంకుల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయని భవిష్యత్తులో మల్లయ్యకొండ భక్తులకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయండి

– ఎంపీడీవో ఆనంద్కుమార్

తంబళ్లపల్లె, అక్టోబరు 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి చేస్తున్న నిరంతర కృషిని స్ఫూర్తిగా తీసుకొని అధికారులు ప్రజలకు సేవ చేయాలని ఎంపీడీవో ఆనంద్కుమార్ సూచించారు. శనివారం ఆయన బాలిరెడ్డిగారిపల్లె, కోసువారిపల్లె సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, డ్రెస్ కోడ్, హాజరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించి తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ప్రతిగడపకు చేరేలా చూడాలని అర్హులకు అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో ఘనంగా జీఎంసీ బాలయోగి జయంతి వేడుకలు

జమ్మలమడుగు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో శనివారం జీఎంసీ బాలయోగి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెదేపా ఇన్ఛార్జి దేవగుడి భూపేష్రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ తెదేపా కష్టపడి పని చేసే వారికి ఎప్పటికి గుర్తింపునిస్తుందన్నారు. అందుకు నిదర్శనమే బాలయోగి అన్నారు. ఈయన జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి, పార్లమెంటు సభ్యునిగా, తొలి దళిత లోక్సభ స్పీకర్గా పని చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జయచంద్ర, నెల్సన్కుమార్, మద్దిలేటి, ఫలీప్, విజయభాస్కర్, చెన్నయ్య, రఫీ, అబ్రహాం, దాదాపీర్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రిపల్ ఐటికి బాయ్స్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక

గాలివీడు, అక్టోబర్ 1ప్రభాతవార్త:

ట్రిపుల్ ఐటికి గాలివీడు బాయ్స్ హైస్కూల్ విద్యార్థి గంగసాని రెడ్డి కార్తీక్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి. రెడ్డెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం విడుదలైన ట్రిపుల్ ఐటి ఫలితాల్లో శెట్టివారిపల్లకు చెందిన గంగసాని వెంకటేశ్ వర్లు, విజయలక్ష్మీ దంపతుల కుమారుడు రెడ్డి కార్తీక్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో రెడ్డికార్తీక్ 8వ తరగతి చదువుతున్న సమయంలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్కు ఎంపికవ్వడం గమనార్హం.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

బద్వేలు రూరల్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

మండల పరిధిలోని తిరువెంగళాపురం పంచాయతీ పాపిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లి సుబ్బమ్మకు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వాలంటీరు బిజివేముల కేశవరెడ్డి విషయం తెలుసుకొని వారికి అందాల్సిన పింఛన్ను కడపలోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి పింఛన్ అందించడంతో సుబ్బమ్మ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దనే కాకుండా ప్రజా అవసరాలకు ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్ళి అందజేయడం అభినందనీయం అని మండల కన్వీనర్ బోడపాడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ నరసింహా యాదవ్ వాలంటీరును అభినందించారు.

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజలు

గోపవరం,అక్టోబర్ 1 ప్రభాతవార్త;

మండలంలో వల్లెరవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శనివారం వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పరి సర గ్రామాలనుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య స్వామి భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. చీడ పీడలలాంటి మరెన్నో ఇబ్బందులకు గురైన అభాగ్యులు ఆప్తుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కన్నుల పండుగదా దర్శించుకొని తరిస్తూన్నారు. వీడయో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని భక్తులు శ్రీ స్వామివారి కార్యక్రమాలను వీక్షించారు. ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలో ఈ దేవదేవుని దర్శించుకోవడం భక్తులకు వరంగా మారింది. కాగా జి.వెంకటరెడ్డి, ధర్మపత్ని సుభద్రమ్మ, కుమారులు చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, మురళీదర్రెడ్డిలు అన్నదానానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందచేసారు.

పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

మైదుకూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

మైదుకూరు మండలంలోని నార్త్ మైదుకూరు గ్రామంలోని పత్తి పంటను జిల్లా వ్యవసాయాధికారి ఎ. నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ముట్లాడుతూ ముఖ్యంగా పత్తి పంటను సాగు చేసిన సర్వే నెంబర్లను పరిశీలించారు. ఈ పంటలో ఎటువంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరము పత్తి పంట సాదారణ ఏరియా కంటే ఎక్కువగా సాగు అయిందని ఈ క్రాప్లో వివరాలన్నింటిని నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు యం. క్రిష్ణమూర్తి, మండల వ్యవసాయాధికారి పి.ప్రసన్న, ఎఇఒ కాంతమ్మ, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన నాగయ్య

బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

బద్వేలు మండల విద్యా శాఖ అధికారిగా శనివారం ఎల్.నాగయ్య బాధ్యతలు చేపట్టారు. వారికి ఉపాధ్యాయులు యం. వి.రాజశేఖర్ ఆచారి, పబ్బతి చక్రపాణి, గూడెం ప్రధానోపాధ్యాయులు దస్తగిరితో పాటు ఎంఆర్సి సిబ్బంది పలువురు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈవోను కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. బి.కోడూరు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బద్వేలు మండల విద్యా శాఖాధికారిగా నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన నాగయ్య మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో అమలవుతున్న మన బడి, నాడు-నేడు ఫేజ్-2 పనులు నిర్ణీత గడువు లోపల నాణ్యతతో త్వరిత గతిన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

డా॥ బిజేఎస్ఆర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

పట్టణంలోని ఎన్ఎంఎస్ కళ్యాణ మండపంలో శనివారం డా॥ బిజేఎస్ఆర్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులు మరియు సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాల జూనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ బిజేఎస్ఆర్ కళాశాలలో 2022 ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎస్.కె.సఫీన 465/470 మార్కులు, బైపీసి విభాగం ఎన్.నవ్య 433/440 మార్కులు సాధించారు. వారిని కళాశాల కరస్పాండెంట్ డా॥ బి.జయసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వీరశేఖర్ రెడ్డి, బైసాని శివశంకర్ రెడ్డి మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు. అనంతరం డా॥ బి.జయసుబ్బారెడ్డి ఒక్కొక్క విద్యార్థికి 10 వేల రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని వారి చేతుల మీదుగా బహూకరించారు. అనంతరం కరస్పాండెంట్ డా॥ జయసుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంటర్మీడియేట్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని జేఈఈ మెయిన్స్ మంచి పర్సంటేజీ సాధించి ఎన్ఐటి ఏపీలో సీటు సాధించిన మా విద్యార్థిని పి.నవ్య జీవన్ ను మరియు ట్రిబుల్ ఐటి తిరుపతిలో సీటు సాధించిన విద్యార్థిని ఎస్.హరిణీని మెమెంటోలతో సత్కరించడం జరిగింది. పట్టణంలో ఇంటర్ రెండు సంవత్సరాలు చదివి జేఈఈ మెయిన్స్ ద్వారా ఎన్ఐటీలో గానీ, ట్రిబుల్ ఐటీలో గానీ ఇంత వరకూ ఏ కళాశాల విద్యార్థులు సీట్లు సాధించలేదన్నారు. తమ కళాశాల విద్యార్థులు సీట్లు సాధించడం తమకు ఎంతో గర్వ కారణం అని వారు విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.

ఎంఈఎఫ్ మండల కమిటీ ఎన్నిక

జమ్మలమడుగు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు శనివారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండల ఎంఈఎఫ్ నూతన కమిటీ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల అకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధనకై నవంబరు 12న అనంతపురంలో జరిగే ఎంఈఎఫ్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. గౌరవ అధ్యక్షులుగా దారా శ్రీరాములు, అధ్యక్షులుగా నీరుకట్ట చంద్ర, ఉపాధ్యక్షులుగా బయన్న, ప్రధాన కార్యదర్శి మబ్బు గురుస్వామి, సహాయ కార్యదర్శి గురునాథ్, కోశాధికారిగా కత్తి ప్రసాద్, గౌరవ సలహాదారులుగా గంగాధర్, సభ్యులు జయరాజు, గుర్రప్ప, సుబ్బరాయుడు, గురుమూర్తి, గురు శంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు కె.బాల ఓబయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు నాగరాజు, నాగన్న, ఓబయ్య, మునిశంకర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

కమలాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కమలాపురంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు జరిగాయి. శనివారం శ్రీవాసవి మాత శ్రీ వెంకటలక్ష్మీదేవి అలంకార రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

పంట నమోదుకు ప్రతి రైతు ఈకేవైసీ చేసుకోవాలి

కమలాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కమలాపురం వ్యవసాయ డివిజన్లో ఉన్న వల్లూరు, కమలాపురం, వి.ఎన్.పల్లి, ఎర్రగుంట్ల మండలాల వ్యవసాయశాఖ సిబ్బందికి కమలాపురం వ్యవసాయాధికారి వారి కార్యాలయంలో శనివారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏపీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుతం పంట నమోదు చేసిన పొలాలను పై అధికారులు పర్యవేక్షించడానికి వస్తున్నారని కావున పంట నమోదులో ఏదైనా అవకతవకలు జరిగినట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభం కాబోతందని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం, వల్లూరు, ఎర్రగుంట్ల మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి : ఏడీఏ

దువ్వూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిసి నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజుపాలెం రెవెన్యూ గ్రామ పొలంలో ఈ క్రాప్ నమోదుపై వ్యవసాయ సిబ్బందితో పర్యవేక్షించారు. వ్యవసాయాధికారులు పంట నమోదును సక్రమంగా చేశారా.. లేదా అక్కడ పంట వేసి ఉన్నారా లేదా అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాజుపాలెం గ్రామ పొలంలో పత్తి పంట సాగు చేసిన వివరాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ క్రాప్ చేయడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఏదైనా ప్రకృతి వల్ల కాని, ఇతర కారణాల వల్ల దిగుబడి తగ్గితే ఈ క్రాప్ ద్వారా ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా దక్కుతుందన్నారు. రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నామని అందువల్ల వాటిని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏడీఏ కృష్ణమూర్తి, మండల వ్యవసాయాధికారి అమర్నాథ్రెడ్డి, వీహెచ్ఏలు హరిత, చరణ్, రైతులు పాల్గొన్నారు.

నల్ల గంగమ్మ ఆలయంలో భక్తి రంజని భక్తి పాటల కార్యక్రమం

సంబేపల్లి, అక్టోబర్ 1ప్రభాతవార్త:

దేవర రాయి నల్లగంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ 3వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు భక్తి రంజని 108 భక్తి పాటలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కొండారెడ్డి, ఛైర్మెన్ మురళీ స్వామిలు తెలిపారు. మన సంస్కృతి కళా సంస్థ వారిచే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు, కార్యదర్శి కలకట రెడ్డెప్పలు తెలిపారు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

దువ్వూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఈవోఆర్డీ ఉపేంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల గ్రామంలోని రోడ్లపై నీరు నిలిచి ఉంటాయని కావున పరిశుభ్రతకు ప్రాధాన్య ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

ఆర్జెడి వెంకటక్రిష్ణారెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబరు 1 ప్రభాతవార్త

ప్రమాదాల్లోని అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అవసరమైనవారికి రక్తం కావాలంటే ముందస్తుగా బ్లడ్ బ్యాంకుల్లో రక్తం లెవల్ అవసరమని రీజనల్ జాయింట్ డైరెక్టర్ వెంకటక్రిష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా మార్చుతామనే గోడపత్రాలను నిర్వాహకులు కరిముల్లాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. యువకులు రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా పిలవచ్చునన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ప్రతిఒక్క యువకుడు రక్తదానం చేసినట్లుయితే అత్యవసర సమయాల్లో ఎందరికో హితవు పలుకుతుందన్నారు. ఆ దిశగా ప్రయత్న చేస్తున్న రాయల్ కరిముల్లాను అభినందించారు. కార్యక్రమంలో ప్రాంతీయా వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులకు ఉమిద్ క్యాంపు

నందలూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త

నందలూరు మండలం అరవపల్లె ఇనిస్టిట్యూట్ ఆవరణంలో రైల్వే ఉద్యోగులకు, పదవివిరమణ చేసిన రైల్వే ఉద్యోగులకు రైల్వే ఇనిస్టిట్యూట్ సెక్రటరి ఎస్కె.ఎండి .గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో మెడికల్(ఉమిద్) క్యాంపు నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జెఎస్.చౌహాన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టడం మంచి తరుణమన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని ఆయన అన్నారు. పదవివిరమణ పొందిన ఉద్యోగులకు హెల్త్ కార్డులకు సంబంధించి మరి రైల్వేపాస్ల గురించి వారిని పేరు పేరున అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రైల్వే ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లో గ్యాంగ్మెన్లు పని చేస్తున్న చెయ్యేరునదిపై ఉన్న బ్రిడ్జి వద్దకువెళ్లి వారి పనితీరును పరిశీలించారు. పనిచేస్తున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నందలూరు రైల్వే ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జయభాస్కర్రావు, రేణిగుంట వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ కమల్ మనోహర్, తిరుపతి వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ చెంచురెడ్డి, ఆఫీసు సూపరింటెండెంట్ సుబ్బయ్య, ఐటి టీమ్ నవీన్, సంపత్లు, రైల్వే కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ శివలింగన కామాక్షిదేవి అలంకరణ

కడప వైద్య విభాగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

స్థానిక అనుమప్పవీధిలో ఉంటున్న భావన రుషి దేవస్థానం నందు దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ శివలింగన కామాక్షిదేవి అలంకరణ నిర్వహించారు. దసరా ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ఆమంచి శ్రీనివాసులు, ఛైర్మన్ పోలంకి గణేష్బాబు, ఉత్సవ కమిటీ మెంబర్ మరియు పీఆర్ఓ ఆదినారాయణలు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ఘనంగా చేస్తున్నామని పేర్కొన్నారు. కావునా భక్తులందరూ వచ్చి అమ్మవారి దర్శన భాగ్యం పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

దసరా సంబరాలను విజయవంతం చేయండి

పులివెందుల రూరల్, అక్టోబరు 01, ప్రభాతవార్త :

పులివెందుల శిల్పారామంలో ఈనెల 2వ తేదీ ఆదివారం నుండి నిర్వహించే దసరా సంబరాలను విజయవంతం చేయాలని పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. శనివారం పులివెందులలోని శిల్పారామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆది, సోమ, మంగళ, బుధవారాల్లో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సందర్శకులు తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

80 మద్యం సీసాలు స్వాధీనం

పులివెందుల, అక్టోబరు 01, ప్రభాతవార్త :

పులివెందుల మండలంలోని కనంపల్లె చెక్పోస్టు వద్ద శనివారం రాత్రి ఎస్సై చిరంజీవి వాహనాలు తనిఖీ చేస్తుండగా 80మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. కర్ణాటక నుండి వస్తున్న సిమెంటు లారీని తనిఖీ చేయడంతో అందులో అక్రమంగా కర్ణాటకకు చెందిన 80 లీటరు బాటిళ్లను పట్టుకున్నారని తెలిపారు. అలాగే కర్ణాటకకు చెందిన డ్రైవరు ఎర్రప్ప శ్రీనివాస్, పులివెందుల వెంకటాప

అమ్మవారిశాలలో వైభవంగా తోటోత్సవం

శ్రీ బిల్వవృక్ష వాసవీ దేవి జగన్మోహిని అలంకారంలో అమ్మవారు
ప్రత్యేక ఉభయదాతలుగా పెసల నాగరాజ కుటుంబ సభ్యులు
బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

దసరా శరన్నరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి పంచామృతాభిషేకం, ఛండీ పారాయణం, దేవీ భాగవతం, రుద్రాభిషేకం, నవగ్రహ జపంతో పాటు పలు రకాల విశేష పూజలు చేపట్టారు. రాత్రి శ్రీ శ్రీ బిల్వవృక్ష వాసవీ దేవి జగన్మోహిని అలంకారం, తోటోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజ, సతీమణి పెసల సునీత కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేక బ్యాండు మేళ తాళాలతో అమ్మవారిశాలకు ఆహ్వానం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వారికి అమ్మవారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దసరా మహోత్సవాలలో భాగంగా వేకువజాము నుండే పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని వారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. తోటోత్సవం సందర్భంగా పట్టణ, పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులందరూ తరలివచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తోటోత్సవాన్ని తిలకించారు. తోటోత్సవంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, జిల్లా కమిటీ మెంబర్ దేవతి లలితతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక క్యూ లైన్‌లో అమ్మవారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పసుపుల రవి శంకర్, జొన్నలగడ్డ సుధాకర్, చాటకొండు వెంకట సుబ్బయ్య, కొలిశెట్టి సుబ్బారావుతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు గుబ్బా వెంకటసుబ్బయ్య, ఓలేటి సురేంద్ర, పైడిమర్రి సురేష్ బాబు, సొల్లేటి సుబ్బరాజా, తిరువీధి మురళీకృష్ణ, మదళ్ళపల్లె రాజేష్, పబ్బతి సత్యనారాయణ, సముద్రాల వెంకటేశ్వర్లు, జూటూరు వెంకట రవికుమార్, యల్లనూరు వెంకటరమణ, మాలేపాటి సురేష్, కనిశెట్టి రమేష్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంతానలక్ష్మీదేవి అలంకారంలో మహాలక్ష్మీదేవి అమ్మవారు

విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో వెలసిన మహాలక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మహాలక్ష్మీదేవి అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం సంతానలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి ఆదినారాయణ గుప్తా (రమేష్), ట్రెజరర్ చీదెళ్ళ వెంకటసుబ్బయ్యతో పాటు మహాలక్ష్మీదేవి దేవాలయం మహిళా మండలి అధ్యక్షురాలు పత్తి రమాదేవి, సెక్రటరి కొలిశెట్టి రుక్మిణి, ట్రెజరర్ బచ్చు అనురాధతో పాటు పలువురు కమిటీ సభ్యులు, సబ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. సంతాన లక్ష్మీదేవి అలంకారం ఉభయదాతలుగా ఎస్ఆర్ఎన్‌బి రెసిడెన్సీ అధినేత డా॥ రాచపూడి దిలీప్ గుప్తా, సతీమణి హైమావతి, మెంటా నరసింహారావు కుటుంబ సభ్యులు, ఉభయదాతలుగా కొలిశెట్టి నరసింహారావు, కొలిశెట్టి సాంబయ్య, కీ॥శే॥ సుంకు గుర్రమ్మ మేనల్లుడు రాజా, చెవుల పెంచలయ్య, నూకల వెంకటేశ్వర్లు, కొలపర్తి సూర్య నరసింహారావు, యాదాళ్ళ ఆంజనేయులు, తులాభారం ఉభయదాతలుగా ఆలయ కమిటీ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సతీమణి మహిళా మండలి అధ్యక్షురాలు పత్తి రమాదేవి కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన తులాభారంలో పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలపర్తి హేమంత్ కుమార్, మాలేపాటి సురేష్, కోటా మధుసూదన్, కొలిశెట్టి మధుసూదన్‌రావు, కోటా చెంచు శ్రీధర్, ఉరిమి సురేంద్ర, జూటూరు వెంకట సుమన్, సుంకు నాగేంద్ర కుమార్, బచ్చు వెంకట లోకేష్ కుమార్, రాచపూడి ప్రవీణ్ కుమార్, తులసి వెంకటేశ్వర్లు, వెంకట సుమంత్, తుమ్మలపెంట చాణక్య మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ర్యాషంలోనే మోడల్ మార్కెట్ యార్డ్‌గా చేస్తాం

– ఎమ్మెల్యే పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
కమలాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ క్రాస్ రోడ్డులోని మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ ఎన్.సి.పుల్లారెడ్డి అధ్యక్షులుగా జరిగిన మొదటి సమావేశంలో కమలాపురం ఎమ్మెల్యే శాసనసభ్యులు పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ పలు అభివృద్ధిపైన చర్చించారు. త్వరలో పశువుల సంత, నూతన గోడౌన్, షాపింగ్ కాంప్లెక్స్, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను, మార్కెట్ యార్డు ఛైర్మన్‌ను, వారి కమిటీ సభ్యులను బాగా పని చేసి రైతులకు, ప్రజలకు చేరువయ్యేలా ఉండాలని ఆయన ఆదేశించారు.

హత్యకేసులో నిందితుల అరెస్టు

పులివెందుల, అక్టోబరు 01, ప్రభాతవార్త :

వేంపల్లె సమీపంలోని నారాయణ స్కూల్ క్రాస్ వద్ద గత నెల 26వ తేదీన జరిగిన హత్యకేసులో నిందితులను అరెస్టు చేసినట్లు పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 26న వేంపల్లె మండలం చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన కల్లూరు మహేశ్వరరెడ్డిని వేంపల్లె సమీపంలోని నారాయణ స్కూల్ క్రాస్ వద్ద హత్య చేశారన్నారు. ఈ సంఘటనపై అతని భార్య అమ్మణ్ణి ఫిర్యాదు మేరకు సీఐ సీతారామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. వేంపల్లె మండలం టి.వెలమవారిపల్లె గ్రామానికి చెందిన రుద్ర శివశంకర్‌రెడ్డిని, చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన కల్లూరు స్వాతిని కుప్పాళ్లపల్లె వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి, వేంపల్లె సీఐ సీతారామిరెడ్డిలు పాల్గొన్నారు.

విశాలాక్షి దేవి అలంకారంలో మహాలక్ష్మీదేవి అమ్మవారు

బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి వేద పండితులు ఓరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రసాద్ (అప్పి) స్వామివారికి పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి విశాలాక్షి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ప్రత్యేక ఉభయదాతలు జూటూరు శ్రీనివాసులు, సతీమణి వెంకట సుబ్బమ్మ, గూడూరు భాస్కర్, సతీమణి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్లు తిరువీధి లక్ష్మణ్‌రావు, వడ్లపూటి నాగభూషణం, ఓబులశెట్టి సుబ్బరాయుడు, సెట్రకరి ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ దేవతి పెద్ద మల్లిఖార్జున, జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు, సుధాకర్‌తో పాటు, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, సెక్రటరి గూడూరు తరుణ్, గౌరవ అధ్యక్షులు, ఫౌండర్ పత్తి సాయి పవన్, అడ్వైజర్ మిట్టా సాయి కుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఓరుగంటి సాహస మిత్రతో పాటు పలువురు యువజన సంఘం నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి నాగమణి, సెక్రటరి తిరువీధి స్వప్న, స్పీకర్ దేవతి లలిత, జాయింట్ సెక్రటరి వడ్లపూటి విజయలక్ష్మి, పత్తి లత, సూరే రేష్మా దేవి, మదళ్ళపల్లె శిరీష, పత్తి కళావతి, నేతి లక్ష్మీదేవి, జూటూరు కామాక్షితో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదళ్ళపల్లె వాసు, ఇమ్మడిశెట్టి నరసింహారావు, యల్లనూరు వెంకట రమణ, సగళా సుబ్బరాయుడు, పేరూరు వెంకట నాగపణీంద్ర, చిన్ని శివ శ్రీనివాసులు, ఓలేటి వెంకట రమణ, చిన్ని శ్రీనివాసులుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కోదండరామ స్వామి ఆలయంలో పట్టాభిరామస్వామి అలంకారం

బద్వేలు అర్బన్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, నూకల రెడ్డెయ్య, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి బచ్చు నాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయి కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా వేద పండితులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం పట్టాభిరామ స్వామి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్, సతీమణి శ్రీదేవి, మదళ్ళపల్లె సత్యం, సతీమణి శిరీషతో పాటు పలువురు ఉభయదాతలకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల విశేష పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగళ నాగరాజ, యలకంటి సుబ్బరాయుడు, పబ్బతి చక్రపాణి, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, చాటకొండు సుబ్బారావు, తోటంశెట్టి సతీష్, గొంట్లా శ్రీనివాసులు, మాకం వెంకట మధుబాబు, వల్లంకొండు సత్యనారాయణ, మదళ్ళపల్లె సత్యం, జూటూరు సురేష్ బాబుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి అమ్మవారికి విశేష పూజలు

బద్వేలు రూరల్, అక్టోబరు 01 ప్రభాతవార్త :

దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం మండల పరిధిలోని చింతలచెరువు పంచాయతీ బయనపల్లె గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం జిల్లా నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో దసరా శరన్నరాత్ర ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి, రెండవ రోజు గాయత్రీ దేవి, మూడవ రోజు అన్నపూర్ణాదేవి, నాలుగవ రోజు లలితా సుందరి దేవి, ఐదవ రోజు సరస్వతీ దేవి, ఆరవ రోజు లక్ష్మీదేవి అలంకారాలతో అమ్మవారికి విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని, భక్తులతో గణపతి పూజ, కుంకుమార్చనతో పాటు అమ్మవారికి పలు రకాల విశేష పూజలు అమ్మవారి సన్నిధిలో నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను 9 రోజుల పాటు వైభవోపేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో శనివారం కీ॥శే॥ గాజులపల్లి జయరామిరెడ్డి, లక్ష్మమ్మ కుమారులు కీ॥శే॥ రవీంద్ర రెడ్డి, సతీమణి శైలజ కుమారుడు రవి ప్రతాప్ రెడ్డి, కుమార్తె స్పందన రెడ్డి, విజయ నరసింహా రెడ్డి, ప్రసన్న, వీరి కుమారుడు అమృత్ నరసింహారెడ్డి, కుమార్తె జ్ఞాపిక రెడ్డి, కృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులు, వాకా బ్రదర్స్ దంపతులు, సిరిపిరెడ్డి రమణారెడ్డి, రమాదేవి కుటుంబ సభ్యులు, ఆదూరి నాగిరెడ్డి కుటుంబ సభ్యులు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి దంపతులు, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు మరియు గాజులపల్లి జయ సుబ్బారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు అన్నదాన వెంకట నాగ ప్రసాద్, అమ్మవారికి ప్రతి రోజూ అలంకారం నిర్వహిస్తున్న సుధ, గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులందరికీ ఉద్యోగాలు కల్పించడమే కళాశాల ధ్యేయం

కెవిపి సుబ్బయ్య
రాయచోటి, అక్టోబరు 1 ప్రభాతవార్త

తమ కళాశాలలో చదివే విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నట్లు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె పి వి సుబ్బయ్య అన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన అధ్యాపకుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కళాశాలకు త్వరలో అటానమస్ హోదా వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ కళాశాల 22 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన చెప్పారు. సమావేశంలో శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేట్ సాఫ్ట్వేర్ ఇన్ఫో బ్యాంకింగ్ మరియు దేశ విదేశాలలో వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారని యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ర్యాంకులు గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులు వచ్చినట్లు ఆయన వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో అనుకున్న లక్ష్యం చేరుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు అటానమస్ వివిధ దశలను మరియు ప్రయోజనాలను కీవే ప్రతినిధి రవితేజ వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు వరం వైఎస్సార్ చేయూత

గాలివీడు, అక్టోంబర్ 1ప్రభాతవార్త:

పేదలు, మహిళలల జీవన శైలిలలో మార్పులు తీసుకురావడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ చేయూత మూడవ విడత పథక సమావేశంలో వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నాగ భూషణ్‌రెడ్డి, ఎంపిడివో శేఖర్ నాయక్, ఎపిఎం రెడ్డెయ్యలతో కలసి ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జల్లా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలు 45 ఏళ్లు నిండిన వారికి 2018 ధర్మవరం సభలో పెన్షన్లు ఇస్తామని జగన్ ప్రకటిస్తే దానిపై టిడిపి వాళ్లు రాద్దాంతం చేశారని, అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన మాట ప్రకారం 45-60 ఏళ్ల మధ్యగ మహిళల కోసం వైఎస్సార్ చేయూత పథకాన్ని సిఎం జగన్ తీసుకొచ్చారన్నారు. మహిళలును ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రూ.18,750 ఆర్థిక సాయం ఏటా అందచేస్తున్నారన్నారు. ఒక లక్షా అరవై వేల కోట్ల రూపాయలను వివిధ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలలో జమ చేసిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. పిఅండ్‌జి, రిలయన్స్ వంటి మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా వ్యాపార శిక్షణలు ఇప్పించడం జరుగడంతో గ్రామాలలోనూ, పట్టణాలలోనూ విస్తృతంగా వైఎస్సార్ చేయూత దుకాణాలు, వ్యాపారాలు వెలిశాయన్నారు.

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా జగనన్న పాలన: వైస్ ఎంపిపి యదుభూషన్‌రెడ్డి

యదుభూషన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలనలో సాగుతోందన్నారు. సంక్షేమ పథకాలన్నింటిని మహిళల పేరుతోనే సిఎం జగన్ అందిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్దిపొందిన వారందరూ కృతజ్ఞతగా రుణం తీర్చుకోవాలని కోరారు.

మెగా చెక్కు అందచేత :

వైఎస్సార్ చేయూత మూడవ విడత ద్వారా గాలివీడు మండలంలోని 2363 మంది లబ్దిదారులకు రూ.4,4300000 విలువ చేసే మెగా చెక్కును లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మోద్దీన్, సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, లక్ష్మీదేవి, ఉమామహేశ్వరి, దీప్తి, ఎంపిటిసిలు చిన్నారెడ్డి, శ్రీనివాసులు, వైసిపి నాయకులు భానుమూర్తిరెడ్డి, నిజాముద్దీన్, పరశురాం, రమణారెడ్డి, వెంకట్రాది. బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో నల్లగంగమ్మ తల్లి

సంబేపల్లి, అక్టోబర్ 1ప్రభాతవార్త:

సంబేపల్లి గ్రామంలో వెలసిన జగన్మాత భక్తుల కొంగు బంగారంగా పిలుచుకునే శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి శనివారం శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో బక్తులకు దర్శనం ఇచ్చారు. ధర్మర్తల మండలి ఛైర్మెన్ మునగా మురళీ స్వామి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యనిర్వణాధికారి కొండారెడ్డి పర్యవేక్షణలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆరవ రోజు అత్యంత భక్తి శ్రద్ధలతో, బైభవోపేతంగా జరుగుచున్నాయి. జగన్మాత మహాలక్ష్మీ స్వరూపంలో దుష్ట రాక్షస సంహారాన్ని చేయటం ఒక అద్భుత ఘట్టమని, మూడు శక్తుల్లో ఒక శక్తి అయిన శ్రీ మహాలక్ష్మీ అమితమైన పరాక్రమాన్ని చూపించి హలుడు అనే రాక్షసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర, భక్తులు పాల్గొన్నారు.

మీనాక్షిదేవిగా దర్శనమిచ్చిన వాసవి కన్యకాపరమేశ్వరి

వేంపల్లె, అక్టోబరు 01, ప్రభాతవార్త :

వేంపల్లె శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీమీనాక్షిదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారు రాత్రి పార్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీడిప్‌లో 15మంది మహిళలు బహుమతులు దక్కించుకున్నారు. వీరికి తాంబూలాలతో మహిళా మండలి సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, దసరా కన్వీనర్లు బైరిశెట్టి బాలగంగాధర్, దొంతు సుమన్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాయవరం సుబ్బు, పుల్లగూర అరవింద్, కర్నాటి నాగేంద్రబాబు, కాంభోజి జయసాయి, శ్రీకాకుళ మధు, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవి అలంకారంలో అసర్ల గంగమ్మ

అసర్ల గంగమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు
గాలివీడు, అక్టోబర్ 1ప్రభాతవార్త:

మండలంలోని గాలివీడు గ్రామం నడిమిపల్లె, బలిజపల్లిల మధ్య వెలసిన శ్రీ అసర్ల గంగమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రి వేడుకలల్లో భాగంగా ఆరవ రోజు శనివారం అమ్మవారు మహాలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గుండ్ల చెరువు, వెలిగల్లు దుర్గమ్మ ఆలయాలలో శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. ఆలయ దర్శనంకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీ రాయచోటి తాలూకా కమిటీ అధ్యక్షుడిగా ఓర్సుసాయికుమార్ ఏకగ్రీవం

రాయచోటి, అక్టోబరు 1 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులోని ఏపిజిఇఏ అన్నమయ్య జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం 4గంటలకు ఏపిజిఇఏ రాయచోటి తాలూకా యూనిట్ కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీలను కో- ఆప్షన్ చేసుకొనుటకు జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు మరియు సాధారణ సభ్యులు హాజరై కమిటీ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా రాయచోటి తాలూకా కమిటీ అధ్యక్షుడిగా ఓర్సు సాయికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కో-ఆప్షన్ ఎలక్షన్ ఆఫీసర్ గా అన్నమయ్య జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ గారు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా యం సుధాకర్ రాజు, అబ్జర్వర్ గా యం. రెడ్డినాయక్ గారు వ్యవహరించారు. ఈ ఏకగ్రీవం ఎన్నిక జిల్లా అధ్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,బి.శివరామిరెడ్డి,కె.క్రిష్ణవేణి తదితరులు సమక్షంలో జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపిజిఇఏ రాయచోటి తాలూకా కమిటీ అధ్యక్షులు ఓర్సు సాయి కుమార్(ట్రెజరీ కార్యాలయం, రాయచోటి), కార్యదర్శి డాల్ సూజిత్(వైద్య ఆరోగ్యశాఖ,వీరబల్లి), కోశాధికారి యం.సురేస్ బాబు (పంచాయతీరాజ్ శాఖ,టి.సుండుపల్లె), అసోసియేట్ అధ్యక్షులు పి.పుల్లం రాజు (వైద్య ఆరోగ్యశాఖ) ఉపాధ్యాక్షులు బి.మోహన్ బాబు (పంచాయతీ సెక్రటరీ)కె.కవిత, బి.శ్రీనివాసులు నాయక్ (వైద్య ఆరోగ్యశాఖ),యస్.నాన్నె సాహెబ్ (పట్టుపరిశ్రమ శాఖ), బి.మల్లిఖార్జున(మున్సిపాలిటీ, రాయచోటి),యన్.రఘు శేఖర్ (అటవీ శాఖ),పి.రమణ (ఏఆర్ఓ, రెవెన్యూ శాఖ) సంయుక్తకార్యదర్శులు కె.సదాశివారెడ్డి,(వైద్య ఆరోగ్యశాఖ),బి.శివరాజశేఖర్,(పాల్ టెక్నిక్ కళాశాల), యస్.సైయద్ వలీ,కె.లలీత(ఐసిడిఎస్),కె.సావిత్రి(వార్డెన్, సోషియల్ వెల్ఫేర్),బి.ప్రతాప్ రెడ్డి (న్యాయశాఖ)కె.హరిప్రసాద్(గ్రామ,వార్డు సచివాలయలు) నూతన కార్యవర్గం ఎన్నిక తర్వాత జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన బడిశెట్టి బాలాజీ నాగప్రసాద్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం శుభాకాంక్షలు అభినందనలు తెలిపి సంఘటితంగా, ఐక్యతతో జిల్